జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 10 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 8

## నేడు ముక్కోటి ఏకాదశి ముందస్తు ఏర్పాట్లపై సమావేశం

### –జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



*భద్రాచలం, డిసెంబర్ 9 ప్రజాజ్యోతి:*

వచ్చే ఏడాది జనవరి 9, 10 తేదీల్లో జరగనున్న ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు కల్పించాల్సిన వసతి సౌకర్యాలపై ముందస్తు ఏర్పాట్లకు సంబంధించి మంగళవారం ఉదయం 11.30 గంటలకు భద్రాచలం సబ్కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని పురస్కరించుకుని తెప్పోత్సవం, ఉత్తర ద్వారదర్శనం కార్యక్రమాలకు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు కల్పించాల్సిన వసతి సౌకర్యాలపై సంబంధిత శాఖల అధికారులు పూర్తిస్థాయి నివేదికలతో సమావేశానికి సకాలంలో హాజరుకావాలని ఆయన సూచించారు.

# ఒకటి పూర్తి... మరొకటి షురూ..!



- -అనుమతులు లేకుండానే అక్రమ నిర్మాణాలు
- -609 సర్వే నెంబర్ లో దర్జాగా భవన నిర్మాణాలు
- -ప్రభుత్వ స్థలమని చెప్పిన పురపాలక అధికారులు?
- -మున్సిపల్ శాఖ అనుమతులు ఎక్కడ?
- -టి పాస్ దరఖాస్తును రిజెక్ట్ మున్సిపల్ అధికారులు!
- -అయినా ఆగని నిర్మాణాలు
- -పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్న రెవెన్యూ అధికారులు

ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో ఓ పాఠశాల భవన నిర్మాణానికి మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు లేకపోగా, మరో భవన నిర్మాణం సైతం కొనసాగడం విశేషం. అసలు భవన నిర్మాణం జరగాలంటే మున్సిపాలిటీ, ఆయా గ్రామపంచాయతీల నుంచి అనుమతి తప్పనిసరి. కానీ అవన్నీ తమకేందుకు అని ఏదో మొక్కుబడిగా మున్సిపాలిటీ అనుమతి కోసం టి పాస్ లో దరఖాస్తూ చేసుకున్నాములే ఇక ఎవరు అడగరులే అనుకున్నారో ఏమో కానీ చకచక పనులు షురూ చేసి ఒక బహుళ భవనం పూర్తి చేయడం జరిగింది.

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

2 లో..



## ఇక్కడంతా... దళారులదే పెత్తనం

### వాహనదారులను దోచుకుంటున్న వైనం
### చోద్యం చూస్తున్న అధికారఘనం



*కొత్తగూడెం /లక్ష్మీదేవిపల్లి / డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి ):*

ఈ కార్యాలయంలో వాళ్ళు చెప్పిందే వేదం ..చేసేదే శాసనం.. అలాంటి దోరణి దళారులుగా వ్యవహరిస్తూ వాహన దారుల నుంచి ధ్రువ పత్రాలు మంజూరు విషయంలో ముక్కుపిండి దర్జాగా డబ్బులు దండుకుంటున్నారు. వీరిని లెక్క చేయకుండా సంబంధిత అధికారి వద్దకు పోతే చుక్కలు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. వాహనదారుడి అవకాశాన్ని అసరాగా చేసుకుని అందిన కాడికి గుంజుతున్నారు. వాళ్ల రేట్ ఫిక్స్ చేస్తే సచ్చినట్లు కట్టాల్సిందే. ఈ తతంగం ఎక్కడో కాదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్ టిఓ కార్యాలయంలో నిత్యం జరుగుతున్న సత్యమిది. జిల్లా కేంద్రంగా కొత్తగూడెం ఏర్పాటు కావడంతో జిల్లా వ్యాప్తంగా నలుమూలల నుంచి వేలాదిమంది వాహనదారులు లైసెన్స్ ల కోసం నిత్యం బారులు తీరుతున్నారు. అయితే దళారులు

మిగతా 2 లో...

## భారీ మొత్తంలో... రేషన్ బియ్యం పట్టివేత



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 9(ప్రజాజ్యోతి )*

పేద ప్రజల బియ్యం పక్క దారి పడుతున్న క్రమంలో సుమారు 285 క్వింటాళ్ల రేషన్ బియ్యం పెద్ద మొత్తంలో అక్రమ రవాణా చేస్తున్న ముఠా గుట్టు సివిల్ సప్లై అధికారులు రట్టు చేసారు. మంగళవారం తెల్లవారు జామున సివిల్ సప్లై అధికారులు భద్రాచలం గోదావరి బ్రిడ్జి చెక్ పోస్ట్ వద్ద తనిఖీ లు నిర్వహిస్తూ

మిగతా 2 లో...

## ఆశ్రమ పాఠశాలల్లో ఉద్దీపకం బుక్లెట్ల ద్వారా అర్ధమయ్యే రీతిలో బోధన జరగాలి

### –గిరిజన దర్బార్లో ఐటీడీఏ పీవో రాహుల్



*భద్రాచలం, డిసెంబర్ 9 ప్రజాజ్యోతి:*

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉద్దీపకం బుక్ లెట్ల ద్వారా అర్థమయ్యే రీతిలో బోధించేలా స్పెషలాఫీసర్లు హెచ్ఎం, వార్డెన్, సబ్జెక్టు టీచర్లకు సూచనలు చేయాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏలో గిరిజన దర్బార్ నిర్వహించి గిరిజన గ్రామాల నుంచి గిరిజనులు తీసుకువచ్చిన అర్జీలను ఏపీవో డేవిడ్గాజ్ స్వీకరించి తన పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించి మిగిలిన వాటిని అధికారులకు పంపి పరిష్కరించేలా చూడాలన్నారు. ఆదివాసీ గిరిజన గ్రామాల్లో నివసించే నిరుపేద గిరిజన కుటుంబాలకు జీవనోపాధి కల్పించడానికి ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను

మిగతా 2 లో...

## భారీ మొత్తం లో రేషన్ బియ్యం పట్టివేత

(మొదటి పేజీ తరువాయి...)

ఉండగా అనుమానాస్పదంగా వెళుతున్న ఛత్తీస్ ఘడ్ లారీని ఆపడానికి ప్రయత్నించగా డ్రైవర్ లారీ ఆపకుండా పారిపోతున్న క్రమంలో లారీ ని వెంబడించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో అడ్డుకుని ప్రశ్నించగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలుసుకుని రేషన్ బియ్యాన్ని జిసిసి గోడౌన్ కు తరలించి కేసు నమోదు చేసి లారీ నీ భద్రాచలం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ పట్టుబడ్డ రేషన్ బియ్యం విలువ సుమారు 10లక్షలు ఉంటుంది అని .DT శ్రీనివాస్ తెలిపారు.

## ఆశ్రమ పాఠశాలల్లో ఉద్దీపకం బుక్లెట్ల ద్వారా అర్థమయ్యే రీతిలో బోధన జరగాలి

(మొదటి పేజీ తరువాయి...)

అర్హులందరికీ అందించడమే ఐటీడీఏ లక్ష్యమన్నారు. ట్రైకార్ ద్వారా సబ్సిడీ రుణాలు, పోడు భూములు, వ్యక్తిగత సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాలు, పట్టాభూములకు రైతుబంధు, జీవనోపాధి పెంపొందించేందుకు ఆర్థికసాయం, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక సాయం, గురుకులం సీట్లు, పై చదువులకు ఆర్థికసాయం కోసం అర్జీలు వచ్చినట్లు తెలిపారు. గిరిజనదర్బార్లో వచ్చిన అర్జీలు ఆన్లైన్ చేయించి ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి ప్రతి గిరిజన కుటుంబానికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో డేవిడ్రాజ్, డీడీ మణెమ్మ, ఆర్సీవో గురుకులం నాగార్జునరావు, ఎస్కీసీ రవీంద్రనాథ్, ఎస్వో భాస్కర్, ఏపీవో పవర్ ఏఈ మునీర్పాషా, ఎస్టీసీ ఉదయ్కుమార్, డీటీఆర్వోఎస్ఆర్ లక్ష్మినారాయణ, మిషన్ భగీరథ ఏఈ నారాయణరావు, మేనేజర్ ఆదినారాయణ, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీలబాయ్, ఐసీడీఎస్ సూపర్వైజర్ సుశీల, టీచర్ పద్మావతి, జీసీసీ మమత, జేడీఎం హరికృష్ణ, హెల్త్ విభాగం ప్రసాద్ పాల్గొన్నారు.

## గీత పిల్లల భవితవ్య ప్రభోదిని

### శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రధానాచార్య సుజాత

**లక్ష్మీదేవిపల్లి / డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి):**



భగవద్గీత పారాయణం పిల్లల భవితవ్య ప్రబోధమని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రధానాచార్య సుజాత అన్నారు. సోమవారం భగవద్గీత శ్లోకాల పోటీలో పాల్గొన్న పాఠశాల విద్యార్థులను ఆమె అభినందించారు. ప్రతి ఒక్కరు గీతా శ్లోక పఠనం చేయటం వల్ల ఏకాగ్రత పట్టుదల పెంపొందించి అన్ని రంగాలలో రాణించే జ్ఞానం కలుగుతుందని విద్యార్థులకు హితవు పలికారు. పోటీలో పాల్గొన్న పిల్లలకు విలువైన వెల కట్టలేని పుస్తకాలని బహుకరించారు.

## ఏజెన్సీలో అక్రమ మైనింగ్ రద్దు చేయాలి-సేవాలాల్ సేన



**పాల్వంచ(రూరల్),డిసెంబర్09 (ప్రజా జ్యోతి):**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా,పాల్వంచ మండలం,తోగూడెం గ్రామంలో గిరిజన చట్టాల విరుద్ధంగా ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ మైనింగ్ క్వారీ లను రద్దు చేయాలి క్వారీ నిర్వాహకులు రాత్రి సమయంలో విపరీతంగా బాంబులు పేలుస్తూ, లారీల ద్వారా రవాణా చేస్తూనారు కావున వారిపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ కలెక్టర్ నీ కలవడం జరిగింది,ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ హుస్సేన్ నాయక్ ,జిల్లా అధ్యక్షులు శివ నాయక్ ,పాల్వంచ మండల కన్వీనర్ అధ్యక్షులు బానోత్ కుమార్ నాయక్,తదితరులు పాల్గొన్నారు

# ఒకటి పూర్తి.. మరొకటి షురూ!

**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:**

ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో ఓ పాఠశాల భవన నిర్మాణానికి మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు లేకపోగా, మరో భవన నిర్మాణం సైతం కొనసాగడం విశేషం. అసలు భవన నిర్మాణం జరగాలంటే మున్సిపాలిటీ, ఆయా గ్రామపంచాయతీల నుంచి అనుమతి తప్పనిసరి. కానీ అవన్నీ తమకేందుకు అని ఎదో మొక్కుబడిగా మున్సిపాలిటీ అనుమతి కోసం టి పాస్ లో దరఖాస్తూ చేసుకున్నాములే ఇక ఎవరు అడగరులే అనుకున్నారో ఏమో కానీ చకచక పనులు షురూ చేసి ఒక బహుళ భవనం పూర్తి చేయడం జరిగింది. మొదట భవనం నిర్మిస్తేనే ఎవరు వచ్చి ఏమి అనలేదని మరో భవన నిర్మాణ పనులు సైతం చకచక కొనసాగుతున్నాయి. ఇలా అనుమతులు లేకుండా నిర్మాణాలు చేయడం ఒకటైతే, అసలు ఆ పాఠశాల భవన నిర్మాణం జరిగేది ఏకంగా 609 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమి అని తెలుస్తుంది. గతంలో టి పాస్ ద్వారా భవన నిర్మాణానికి అనుమతుల కోసం మున్సిపాలిటీకి దరఖాస్తు చేయగా, ప్రభుత్వ స్థలమని అనుమతి నిరాకరించినట్లు టిపిఎస్ పేర్కొనడం గమనార్హం. ఇలా అనుమతులు లేకుండా ఎవరి ఇష్టం వచ్చినట్లు ఎవరికి వారుగా భవన నిర్మాణాలు చేపడితే అనుమతులు అవసరం లేదా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. నిర్మాణాలు జరిగే భవనాలు, ఆ స్థలాలకు సంబంధించిన పత్రాలు లేకుండా దర్జాగా నిర్మాణం పనులు చేపట్టడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. సాధారణ వ్యక్తులకు ఒక న్యాయం.. బడాబాబులకు మరొక న్యాయం ఉంటుందా అనే అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి. ఈ పాఠశాల భవన నిర్మాణంపై రెవెన్యూ శాఖ పూర్తి స్థాయిలో విచారణ చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం.

# ఇక్కడంతా దళారులదే పెత్తనం





(మొదటి పేజీ తరువాయి...)

అంతా కుమ్మక్కై వాహనదారుడిని ప్రభుత్వ నిబంధనలు అనుసరించి నేరుగా సంబంధిత అధికారి వద్దకు వెళ్ళాలని ప్రయత్నిస్తే దళారులు చెప్పే మాయ మాటలకు లోనై వారి చేతిలో మోసపోయి జేబులకు చిల్లులు పడుతున్నాయి. కార్యాలయం ప్రారంభం కాకముందే ముందుగా గంట వ్యవధిలో దళారులు చేరుకుని వాహనదారుడి వద్ద నుంచి సంబంధిత కాగితాలను తీసుకుని ప్రతీ పత్రానికి ఒక రేటు చొప్పున దర్జాగా వసూలు చేసుకుంటున్నారు. కార్యాలయ సమీపంలో వసూలు రాజాలు అధికమై ఆర్ టిఓ కార్యాలయాన్ని అబాసుపాలు చేస్తున్నారు. ఇదేంటని కొందరు నొచ్చుకుని అడిగితే మీరు ఎవరికైనా చెప్పుకొండి... మేము చెప్పిందే ఇక్కడ వేదంగా నడుస్తుంది. అని బుకాయించడం పరిపాటిగా మారింది. మరి కొందరు నిరక్ష్య రాస్యులై కొత్త వాహనాలు కొనుగోలు చేసి సంబంధిత పత్రాల కోసం ఆర్ టిఓ కార్యాలయానికి చేరుకుంటే దళారులకు ఆడిందే ఆటగా... పాడిందే పాటగా....వారి వద్ద నుంచి అధిక డబ్బులు గుంజుతున్నారు. ఆర్ టిఓ కార్యాలయం ముందే దళారులు పెత్తనం కొనసాగిస్తున్నప్పటికీ సంబంధిత ఉన్నత అధికారులు ఈ దళారి వ్యవస్థను రూపుమాపేందుదకు కిమ్మనుకుండా ఉండడం వెనుక ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా దళారులపై దృష్టి సారించి, సంబంధిత వాహనదారులకు నష్టం వాటిల్లకుండా ఉండాలని వాహనదారులు ప్రాథేయపడుతున్నారు.

## రాయ్ పూర్ లో 4వ ఇండియా బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ సమావేశం

**కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి)**



సిపిఆర్ ఎంఎస్ = ఎన్ ఇ మాడి ఫైడ్ స్కీంలో కార్మికులు సభ్యత్వం తీసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిపిఆర్ ఎంఎస్ = ఎన్ ఇ బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ చైర్మన్ & డైరెక్టర్(పి& ఐఆర్) కోల్ ఇండియా, శ్రీ వినయ్ రంజన్ తెలిపారు. సోమవారం రాయపూర్ లో 4వ సిపిఆర్ ఎంఎస్ = ఎన్ ఇ కోల్ ఇండియా బోర్డ్ ఆఫ్ ట్రస్టీల సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో ఎబికెఎంఎస్ =బిఎంఎస్ తరుపున పి మాధవ నాయక్, సిపిఆర్ ఎంఎస్ = ఎన్ ఇ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఆర్ ఎంఎస్ = ఎన్ ఇ మాడి ఫైడ్ స్కీంలో ఇంతవరకు సభ్యులు కాని వాళ్లకు తేది 31.3.2025 వరకు స్కీమ్ లో ₹ 60వేలు కట్టి చేరుటకు చివరగా మరోసారి అవకాశం కల్పించబడిందని చెప్పారు. కావున పదవి విరమణ పొందిన సింగరేణి కార్మికులు ఈ స్కీం లో సభ్యులు కాని వారు, సగం డబ్బులు చెల్లించి ఐదు లక్షల స్కీములో ఉన్నవాళ్లు మిగతా డబ్బులు కట్టి 8 లక్షల స్కీం లో సభ్యత్వం తీసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. సిపిఆర్ ఎంఎస్ = ఎన్ ఇ ట్రస్ట్ బోర్డు దీర్ఘకాలికంగా స్థిరంగా కొనసాగించుటకు ఆర్థికపరమైనటువంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తదుపరి జరిగే సమావేశంలో తగిన నిర్ణయం చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఏంప్యానల్ లేని (ఎంపిక చేసిన హాస్పిటల్స్) చోట వైద్యము చేయించుకున్నచో అట్టివారికి టారిఫ్ ప్రకారము రియంబర్స్మెంట్ చేయుటకు నిర్ణయించినట్లు తెలిపారు. సిపిఆర్ ఎంఎస్ = ఎన్ ఇ సభ్యుల డేటా ఆన్లైన్ చేసి, స్మార్ట్ కార్డు సభ్యులందరికీ జారీ చేయుటకు వెంటనే తగిన చర్యలు తీసుకొనుటకు నిర్ణయించారు. సిపిఆర్ ఎంఎస్ = ఎన్ ఇ సభ్యులు వైద్య సౌకర్యం తీసుకున్న తర్వాత తగిన బిల్లులను యాజమాన్యానికి అందించిన తర్వాత 45 రోజులు లోగా ఆ ఖర్చులను చెల్లించాలని తగిన సూచనలు ఇస్తూ మరొకసారి సర్క్యులర్ జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశములో ముఖేష్ అగర్వాల్, డైరెక్టర్ ఫైనాన్స్, కేశవరావు డైరెక్టర్ పర్సనల్ సిఐఎల్ , హెచ్ ఎం మిశ్రా డైరెక్టర్ పర్సనల్ సిసిఎల్ , గౌతమ్ బెనర్జీ జనరల్ మేనేజర్ పర్సనల్ సిఐఎల్ ,బిఎంఎస్ యూనియన్ ప్రతినిధి గా పి మాధవ నాయక్, ముగ్గురు ఇతర కార్మిక సంఘుల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**దమ్మపేట, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి)**

మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ రింగ్ సెంటర్ లో సోనియా జన్మదిన కేక్ ను కట్ చేశిన నాయకులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని,ఆమె దిశా నిర్దేశనంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలనను సాగిస్తున్నారని తెలిపారు. ఈ వేడుకలలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సోంగా యేసుమణి, ఉత్తమ సేవారత్నాగ్రహిత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, కందుల వెంకటేశ్వరరావు, వాడపల్లి నవమణి రాజు, గణపా రాము, బొగ్గం యెహోషువ, మోరంపూడి వెంకటేశ్వరరావు ,దొడ్డా భాస్కర్ రావు ,బొంతు రాజశేఖర్, నిమ్మగడ్డ త్రినాధ్, చల్లగుండ్ల చెన్నకేశవరావు, దొడ్డ సత్యనారాయణ, బాల రామారావు, బాల శేషుబాబు, వాడపల్లి రామారావు ,దొండపాటి రామారావు ,మాదల నాగబాబు ,మాదల చంద్రరావు, స్వర్ణాల శ్రీను, జీలుగు కాంతారావు, భూబత్తుల శివ నాగరాజు తధితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు





**టేకులపల్లి, డిసెంబర్ 09,ప్రజాజ్యోతి:** టేకులపల్లి కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లానాయకులు కోరం సురేందర్,భూక్య దేవా నాయక్ ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన 78 వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కోరం సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ అని, అరవై ఏండ్ల నిరీక్షణకు తెర దించుతూ, నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన గొప్ప వ్యక్తి సోనియమ్మ అని అన్నారు. యావత్తు తెలంగాణ రాష్ట్రం సోనియమ్మకు రుణపడి ఉందని వారు అన్నారు. సోనియమ్మ ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం లాంటి ఎన్నో పథకాలతో దేశాన్ని అభివృద్ధి చేసిన వ్యక్తి అని వారు అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని కోరుకుంటున్న ఆ భగవంతున్ని వేడుకుంటున్నాం వారు అని అన్నారు. ఈకార్యక్రమంలో టేకులపల్లి మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్,కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ రెడ్యానాయక్, భూక్యా రవీందర్ సింగ్ , ఈది గణేష్, మూడ్ గణేష్ చౌహన్, మధు, ఉండేటి, రసమళ్ళ నర్సయ్య, భద్రు నాయక్, లక్ష్మయ్య, బానోత్ రవి, సుదీప్, శేఖర్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన



**టేకులపల్లి, డిసెంబర్ 09,ప్రజాజ్యోతి:** మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో భారతదేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల ముమ్మర కృషి కార్యక్రమం నిక్షయ్ షివిర్ లో భాగంగా సోమవారం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ బొమ్మనపల్లి ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని బిల్లుడు తండాలో,జెండాల తండా,రామకృష్ణాపురం,కొత్త తండా గ్రామాల ప్రజలకు క్షయవ్యాధిపై అవగాహన, అనుమానితుల గుర్తింపు, శాంపిల్ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన క్షయ వ్యాధి తీవ్రంగా ఉన్న 347 జిల్లాల్లో తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలు ఉన్నాయని అందులో మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒకటి అని కాబట్టి క్షయ వ్యాధిపై సమాజంలోని ప్రతి ఒక్కరూ చర్చించుకుని అవగాహన పెంచుకొని దానిని పూర్తిగా నిర్మూలించడంలో సహకరించాలని ఈ సందర్భంగా కోరారు లేనిచో క్షయ వ్యాధి బారిన పడి మరణం పొందిన జాబితాలో మనతోపాటు మన కుటుంబ సభ్యులు కూడా ఉండే అవకాశం ఉందని హెచ్చరిస్తూ వ్యాధి లక్షణాలు అయినా 15 రోజులకు మించి దగ్గు జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం వంటి ప్రధాన లక్షణాలు ఉన్నవారు గతంలో క్షయ వ్యాధికి మందుల వాడిన వారు వారి కుటుంబ సభ్యులు దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారు ఈ వందరోజుల నిక్షయ్ షివిర్ కార్యక్రమంలో పాల్గొని ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని నిర్ధారణ జరిగితే ప్రభుత్వం ఇచ్చే నాణ్యమైన మందులతో వ్యాధిని తగ్గించుకొని తద్వారా మరణాన్ని నివారించుకోవడంతోపాటు కుటుంబ సభ్యులకు మరియు సమాజంలోని ఇతరులకు క్షయ వ్యాధి వ్యాప్తిని నివారించవచ్చని తద్వారా ఈ వ్యాప్తిని భారత సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించడం సాధ్యపడుతుందని అన్నారు అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధికి మందులు వాడే ప్రతి వ్యాధిగ్రస్తుడికి వ్యాధి తగ్గేవరకు నిరంతర సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు పోషకాహార నిమిత్తం మందులు వాడే కాలానికి ప్రతి నెల 1000 రూపాయలు ఎకౌంట్ లో వేయడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ,పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ, ఇల్లందు డివిజన్ క్షయ వ్యాధి నివారణ అధికారి శంకర్ ,సూపర్వైజర్ నాగుబండి వెంకటేశ్వర్లు , మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ హారిక, పంచాయతీ కార్యదర్శి నరేష్ నాయక్ ,వైద్య సిబ్బంది కమల, సుజాత ఉపాధ్యాయులు రమేష్ లోక్యా అంగన్వాడీ టీచర్లు అమ్మి, సరోజ, పూర్ణ ,నీల ,ఆశా కార్యకర్తలు భారతి ,వీరమ్మ, తార ,లక్ష్మి పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణం నాసిరకం, లబ్ధిదారులు ఎంపిక అవినీతిమయం

## సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన సిపిఐఎం బృందం



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 9(ప్రజాజ్యోతి )** డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో అవినీతి రాజ్యమేలుతూ నాసిరకంగా నిర్మిస్తున్నారని నిర్మాణాలు పూర్తీ కాకుండానే హడావుడిగా అధికారులు పంపిణీ సిద్ధం చేయడం సరైనది కాదని గ్రామసభ ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపు చేయాలని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏం సి కాలనీలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు పాత్రికేయ బృందంతో కలిసి పరిశీలించిన పార్టీ బృందం నాసిరకంతో ఇండ్లు నిర్మించిన ఫలితంగా పగుళ్లకు గురై బీటలు వారిన గోడలను, కుంగిపోయిన ఫ్లోర్లను మీడియాకి చూపించారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే జిల్లా స్థాయి అధికారులు వచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ల వద్ద కరెంటు మీటర్లు గాని బోరు గాని లేవని ఇవి గతంలోనే చోరీకి గురి అయినాయని అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నేటికీ ఆ సమస్య పరిష్కరించలేదని నీళ్లు లేక కరెంటు లేకుండా లబ్ధిదారులు ఎలా ఉంటారని ప్రశ్నించారు. 110 ఇల్లు పూర్తి అయిన వెంటనే లబ్ధిదారుల ఎంపిక కూడా పూర్తయిందని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని పంచాయతీ పరిధిలో గ్రామసభ పెట్టి లబ్ధిదారులు ఎంపిక చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణం నాశరకం లబ్ధిదారులు ఎంపికలు అవితిమయం స్పష్టంగా కనబడుతుందని ఆయన ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ లో జరుగుతున్న ఈ అవినీతి అక్రమాలపై సిపిఐఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. అదేవిధంగా 2017 వ సంవత్సరంలో ఎమ్మెల్యే సున్నం రాజయ్య హయాంలో ఇచ్చిన 250 ఇండ్లకు నేటికీ అధికారులు లబ్ధిదారుల పేరు మీద పట్టాలు ఇవ్వలేదని వెంటనే వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగ, ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారేల్లి సంతోష్ కుమార్,పట్టణ కమిటీ సభ్యులు ఉస్తెల జ్యోతి, కుంజ శ్రీనివాస్, ఎన్ నాగరాజు ధనకొండ రాఘవయ్య , ఎస్.అజయ్ కుమార్ ఛాట్ల శ్రీనివాస్,డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సతీష్ బాబు, మాజీ వార్డ్ మెంబర్ మడెం లక్ష్మి, స్థానిక నాయకులు కుంజా విజయ,సున్నం ప్రవీణ్ ,సాగరిక తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన కోరం సురేందర్



**టేకులపల్లి, డిసెంబర్ 09,ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని రోళ్ళపాడు గ్రామానికి చెందిన మడి వరలక్ష్మి దశదినకర్మకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు కోరం సురేందర్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇది గణేష్, బి. రవి , సర్దార్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:** ఏఐసీసీ అధినేత్రి, యంపి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జెకె కాలనీ కార్మిక వాడలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి జన్మదిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరుగుతున్న ఉద్యమాలలో ఎంతోమంది అసువులు బాసడంతో సోనియాగాంధీ చలించిపోయి రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో ఏర్పడిన ప్రభుత్వం ప్రజారంజాక పాలనను కొనసాగిస్తూ ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అన్ని వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిత, శైను, శిరీష, నరసమ్మ, విజయలక్ష్మి, ఉమా, సల్మా తదితరులు పాల్గొన్నారు.

## 55వ వార్షిక భద్రత పక్షోత్సవాలు ప్రారంభం





**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో ఈ నెల 09 నుండి 21 వరకు 55 వ వార్షిక భద్రత పక్షోత్సవాలలో భాగంగా సోమవారం జెకె5 ఓసిలో ఏజెంట్ ఎ.కృష్ణ మోహన్ రక్షణ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ అందరు రక్షణ సూత్రాలను పాటిస్తూ పనిచేయాలని, అలాగే రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని కోరారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు ఒక్క ప్రమాదం కూడా జరగలేదని '0' ఆక్సిడెంట్ మైన్ గా నమోదు అయిందన్నారు. ఉత్పత్తిలో కూడా ఏరియా ప్రదమ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు రక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గని అదనపు మేనేజర్ ఎజి. శివ ప్రసాద్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 6 తీర్మానాలకు ఆమోదం



*ఇల్లందు, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:*

మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో 6 తీర్మానాలకు ఆమోదం తెలపడం జరిగింది. ముందుగా మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య మృతి చెందడంతో సభ్యులు 2 నిముషాలు మౌనం పాటించారు. మోడల్ మార్కెట్ గదుల కిరాయిని పాలకవర్గం నిర్ణయించడం జరిగింది. కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ తో పాటు 17 మంది మున్సిపల్ కౌన్సిలర్లు, ఇద్దరు కో ఆప్షన్ సభ్యులు హాజరయ్యారు.ఇల్లందు మున్సిపాలిటీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మోడల్ మార్కెట్ గదులను అర్హులందరికీ అతి తక్కువ రెంట్ తో కేటాయించాలని నిర్ణయించారు. కింద ఫ్లోర్ లో రూ. 2000, పైన ఫ్లోర్ లో రూ. 1500లుగా నిర్ణయించారు. ఇల్లందు పురపాలక సంఘం వారు నిర్మించిన ఎల్కేయం రోడ్ కాంప్లెక్స్ టెండర్ ప్రాసెస్ ద్వారా కిరాయికి ఇవ్వాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్, మేనేజర్ అంకు షావలి, డిఈ మురళి, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టైం రేటెడ్ ఫలితాలు ప్రకటించాలి

*ఇల్లందు, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:*



టైం రేటెడ్ ఫలితాలు ప్రకటించాలని టిబిజికెఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. రంగనాథ్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ యండి. జాఫర్ హుస్సేన్ లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సింగరేణిలో ఎలాంటి రాత పరీక్షలు నిర్వహించిన, చాలా పారదర్శకంగా వెంటనే మెరిట్ లిస్ట్ పెట్టి ఎలాంటి అపోహలకు అవకాశం లేకుండా చేస్తూ సింగరేణి సంస్థను ఆదర్శంగా ఉంటుందన్నారు. కానీ ఇల్లందులో ఇందుకు భిన్నంగా జరుగుతుండటం దురదృష్టమని, ఇటీవల టైం రేటెడ్ ఖాళీలను భర్తీ చేయడానికి పంపాపరెటేర్, సంప్లింగ్ మజ్దూర్, వాలాపరెటేర్, డంప్ మెన్, ట్రిప్ మెన్, సర్వేలలో పోస్టుల కోసం నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు నిర్వహించారన్నారు. ఎక్కడ తేడా వచ్చిందో కానీ రిజల్ట్స్ ను ప్రకటించకుండా కోల్డ్ స్టోరేజీలో ఉంచారని విమర్శించారు. ఖాళీలను భర్తీ చేయడానికి వ్రాత పరీక్షలు నిర్వహించి నెలలు గడుస్తున్నా ఫలితాలు ప్రకటించకపోవడంతో అనేక అనుమానాలు, పుకార్లు షికార్లు చేస్తున్నాయని ఆరోపించారు. కొందరు నాయకులు తమ అనుయాయుల ప్రమోషన్ కోసం పట్టుపడుతూన్నారని, అధికారులపై ఒత్తిడి తెచ్చి ఫలితాలను పక్కన పెట్టించారని కార్మికులు అనుకుంటున్నారని పేర్కొన్నారు. నిజమైన అర్హులు ఈ పుకార్లకు భయపడుతూ నిజాయితీగా పని చేసిన మాకు ఈ పరిణామాల వలన ప్రమోషన్ రాదేమోనని భయపడుతున్నారన్నారు. అధికారులు వెంటనే ఫలితాలు ప్రకటించి అర్హులైన కార్మికులకు న్యాయం చేయాలని ఎలాంటి అవకతవకలు జరిగినా తమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరుకు సిద్దపడుతుందని హెచ్చరించారు.

# అర్హులైన వారిని గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి

*భద్రాచలం టౌన్, డిసెంబర్ 9(ప్రజాజ్యోతి )*



అర్హులైన పేదలను గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని మహాజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో సోమవారం భద్రాచలం తాసిల్దార్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వంలొ భద్రాచల పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ 88 ఇళ్ల విషయంలో పేదలకు అన్యాయం జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా అర్హులైన పేదలకు మరోసారి అన్యాయం జరిగిందని, రాజకీయ పార్టీల, ప్రజాప్రతినిధుల చెప్పు చేతల్లో ప్రభుత్వ అధికారులు ఉంటే పేదలకు సొంత ఇంటి కలగానే మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వ అధికారులు ఏ విధంగా ఎంక్వయిరీ చేసి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులని ప్రకటన చేస్తారో బహిర్గతం చేయాలని అన్నారు. వరద ముంపు బాధితులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వడంలో మాకు ఎటువంటి అభ్యంతరం లేదు అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదల పట్ల చిత్తశుద్ధి ఉంటే 250 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేసి అప్పుడు డబల్ బెడ్ రూమ్ ఇళ్ల అర్హుల లిస్టుని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహాజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు కలుపుకొని ప్రజా పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి, జిల్లా కార్యదర్శి గద్దల కృష్ణవేణి, మహజన మహిళా సమైఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు కొచ్చర్ల కుమారి, పట్టణ నాయకులు ఎస్.కె రహిమ, రావుల నిర్మలమ్మ, మేరీ, బానోత్ స్వాతి, లక్ష్మి, వేముల దుర్గ, దుబ్బలకళావతి, బుర్రనాగలక్ష్మి, ఉష, దేవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఆ భూములు నిర్మాణ యోగ్యమైనవి కావు

*ఇల్లందు, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:*



సమీకృత గురుకుల నిర్మాణానికి చేయదలచిన ఆ భూములు నిర్మాణ యోగ్యమైనవి కావని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం ఇల్లందు తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిర్మాణానికి అనువు కానీ ప్రదేశాలలో సమీకృత గురుకుల పాఠశాల భవన సముదాలను నిర్మించవద్దని కోరారు. ఇటు పర్యావరణ దృష్ట్యా, అటు భూమి దృష్ట్యా నిర్మాణ యోగ్యం కాని చోట సమీకృత గురుకుల భవన సముదాయాలు నిర్మించడం ఇబ్బందులు జరిగే ప్రమాదం లేకపోలేదని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి రైతులు సాగు చేసుకుంటున్న భూములను ప్రభుత్వ అవసరాల పేరిట సేకరించవద్దన్నారు. సమీకృత గురుకుల స్థల అన్వేషణలో భాగంగా 40 ఎకరాల భూ సేకరణ లక్ష్యంగా వందల ఏళ్లుగా 25 కుటుంబాల రైతులు సాగు చేసుకుంటున్న భూమిని ఎంపిక చేస్తుండడం పట్ల రైతులను కలవరపాటుకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమీకృత గురుకల నిర్మాణం చేసే స్థలం అండర్ కోల్ మైన్స్ సింగరేణి బొగ్గు ఉత్పత్తిలో భాగంగా వందల ఏళ్లుగా బొగ్గును వెలికితీయడం జరిగిన ప్రదేశమని అంతేకాకుండా ప్రతి ఏటా వర్షాకాలంలో బుగ్గ వాగు పొంగి ముంపుకు గురవుతుందని గుర్తు చేశారు. అదేవిదంగా ప్రక్కనే డంపింగ్ యార్డ్ కూడా ఉండటంతో కాలుష్య సమస్యతో పాటు త్వరలో తెరవబోయే పూసపల్లి మైనింగ్ వల్ల వాతావరణ కాలుష్యం సమస్యలు ఏర్పడి భావిభారత విద్యార్థుల ఆరోగ్యరీత్యా అనేక సమస్యలు ఏర్పడతాయని తెలిపారు. సమీకృత గురుకుల ఏర్పాటుకు అనువైన స్థలాన్ని ఇల్లందు నియోజకవర్గ పరిధిలో ఖాళీగా ఉన్న వందల ఎకరాల బీడు భూములను గుర్తించి పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరి సత్యనారాయణ, అజ్మీర బావు సింగ్ నాయక్, అబ్దుల్ నబీ, సాతాల హరికృష్ణ, భూక్యాసురేష్‌నాయక్, భూక్యాహుస్సేన్, బోడ రమేష్, గుగులోత్ శ్రీను, ధరవత్ రమేష్, అంగోత్ మంగీలాల్, బానోత్ మోతిలాల్, భద్రం, మంద శ్రీధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ రాజకీయ దిగ్గజం సోనియమ్మ

*భద్రాచలం టౌన్, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి )*




తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి, తెలంగాణ అభివృద్ధికి బంగారు బాటలు వేసి, దేశంలోనే ఆదర్శ రాజకీయ దిగ్గజంగా శ్రీమతి సోనియా గాంధీ చరిత్రలో నిలిచిపోయారని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య వ్యాఖ్యానించారు. భద్రాచలంలో సోమవారం క్యాంపు కార్యాలయంలో జరిగిన సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ భారతదేశానికి గాంధీ కుటుంబం చేసిన సేవను గుర్తు చేశారు. సోనియా గాంధీ భావజాలాలను వివరించారు. ప్రధాన మంత్రి పదవిని సైతం విడిచిపెట్టిన వైనాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తూ ఎన్ని ఆటంకాలు, ఎంత నష్టం జరిగిన మాట ప్రకారం నిలిచిన కాంగ్రెస్ దిగ్గజం సోనియమ్మని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీని క్రమశిక్షణతో ముందుకు నడుపుతూ సోనియమ్మ దిక్సూచిలా నిలిచిందన్నారు. భారతదేశాన్ని అగ్రదేశాల సరసన చేర్చటంలో సోనియమ్మ చూపిన చొరవ దేశ ప్రజలందరూ మర్చిపోలేరని తెలిపారు. దేశంలో భవిష్యత్తు కాంగ్రెస్ దేనిని, ఇందిరమ్మ రాజ్యం తెలంగాణలో లాగా, మళ్లీ దేశవ్యాప్తంగా చూస్తాం అని అన్నారు. భద్రాచల నియోజకవర్గంలో త్వరలో జరిగే గ్రామ పంచాయతీ, మండల పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ అన్నిస్థానాలను గెలుచుకుంటుందని, కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని ఆయన జోష్యం చెప్పారు. కష్టపడిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ముత్తంగి అలంకరణలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

*భద్రాచలం టౌన్, డిసెంబర్ 9(ప్రజాజ్యోతి )*




భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో సోమవారం స్వామివారు ముత్తంగి అలంకరణలో దర్శనమిచ్చారు. ముందుగా అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవాకాలం, నిత్య బలిహరణం, అభిషేకం తదితర నిత్య పూజా కార్యక్రమాలు యథావిధిగా జరిపారు. అనంతరం బేడా మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై రామయ్య నిత్య కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.



**ఘనంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు ....**ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా చివరి రోజున సోమవారం ఉదయం మంగళ వాయిద్యాలతో , కోలాట మహిళలతో వైభవంగా గిరిప్రదక్షిణ కార్యక్రమాలు కొనసాగాయి.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి రమాదేవి ఏఈవోలు శ్రవణ్ కుమార్, భవాని రామకృష్ణ, ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా ఆలయ పారాయణ దారులు చిట్టి హనుమత్ శాస్త్రి, ఎల్ ఆర్ కే ప్రసాద్ నరసింహ చారి, కామేశ్వర శర్మ, రామ భక్తులు , పుర ప్రముఖులు పాల్గొన్నారు

# డిసెంబర్ 12న ఎస్సీ వర్గీకరణ విచారణ

**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:**



డిసెంబర్ 12న ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో జరుగు ఎస్సీ వర్గీకరణపై డాక్టర్ జస్టిస్ షమీం అత్తర్ కమిషన్ విచారణకు వస్తున్నందున మాదిగ, మాదిగ ఉప కులాలకు చెందిన వారందరు తప్పక హాజరు కావాలని దళిత రత్న, తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు మేకల శ్యామ్ మాదిగ కోరారు. సోమవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 12న జరుగు వర్గీకరణ విచారణలో మాదిగ, మాదిగ ఉప కులాల నేతలు అందరూ లిఖితపూర్వక వినతి పత్రాలు ఇవ్వాలన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమ నాయకులను మాల మహానాడు నేతలు అవమానపరిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత జరగకుండా అడ్డుకుంటున్న మాల మహా నేతలు, అలాగే వారికి సహకరిస్తున్న కొంత మంది రాజకీయ పార్టీలో ఉన్న మాల నేతలకు త్వరలో తగిన మూల్యం చెల్లిస్తామని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమకారులను అవమానపరిచే విధంగా మొన్న జరిగిన సభలో మాల నేతలు మాట్లాడం బూతులు తిట్టడం సిగ్గుమాలిన చర్య అని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో ఎంతటి పోరుకైనా మాదిగ, మాదిగ ఉపకూలాలు సిద్ధంగా ఉన్నారన్నారు. వర్గీకరణ సాధన కోసం ఎంతో మంది మాదిగ మృతవీరులు బలిదానాలను పరిస్థితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలుసునని, వర్గీకరణ విషయంలో ఎవరి అడ్డం వచ్చినా చూస్తూ ఊరుకునే పరిస్థితి మాదిగలకు లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బోశాల దుర్గారావు, తెలంగాణ ఎమ్మార్పీఎస్ నాయకులు వంగూరు కోటయ్య, పెరిక సురేష్, టేకుమట్ల దుర్గాప్రసాద్, తిప్పారు ముత్తయ్య, తిప్పారపు ప్రసాద్, ఆలూరు వేణుగోపాల్, మేకల ప్రసాద్, ఆధార్ల ప్రసాద్, అంబాజీ శశాంక్ బాబు, గరికపాటి సంజీవరావు, వంగూరు అంజి, వంగూరు దేవమ్మ, శ్రీమతి బొజ్జరాణి, గుండెపాక కిరణ్, కొండూరి రామకృష్ణ, పెరిక కవిత తదితరులు పాల్గొన్నారు.

# యువత క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దు : సిపిఎం

**చర్ల, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)**



దేశంలోని యువత, దేశ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన వయసులో ,క్షణికావేశంలో జీవితాలు నాశనం చేసుకుంటూ, చిన్ననాటి నుండి తనను పెంచి పోషించిన తల్లిదండ్రులు, బంధువులను మర్చిపోయి ఆవేశాలకు లోనవుతూ బంగారు భవిష్యత్తును చిద్రం చేసుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోని సిపియం చర్ల మండలనాయకులు బందెలచంటి కుమారుని మరణ వార్త తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు ఎలమంచిలి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి, కారంపుల్లయ్య, జిల్లా కమిటి సభ్యులు రేపాకుల శ్రీనివాస్, గడ్డం స్వామి, చంద్రయ్య, మండల కార్యదర్శి మచ్చారామారావు, తదితరులు బందెల చంటి కుమారుడు, లవణ్ చంద్ర(23 )భౌతికదేహంపై పూలమాలలు వేసినివాళులు అర్పించారు. చేతికివచ్చిన కుమారుడి మరణంతో తీవ్రవిషా దంలో వున్న చంటి కుటుంబాన్ని పార్టీనాయకత్వం ఓదార్చిధైర్యం చెప్పారు. యువతభావోద్వేగాలకులోనైప్రాణాలుకోల్పోతున్నారని సిపియం నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. చిన్నచిన్న సమస్యలకు కృంగిపోయి మానశిక దృడత్వం కోల్పోయి ప్రాణాలు తీసుకుంటున్నారని అన్నారు. కని పెంచి పెద్దచేసిన కుంటుబానికి తీరని శోకం మిగుల్చుతున్న పరిస్దితులపై సిపియం ఆందోళన వెలుబుచ్చింది. బందెల లవణ్ చంద్ర మరణంపట్ల వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, యాసా నరేష్ ,రాజేశ్వరి, సిపియం మండలనాయకులు కారం నరేష్ సమ్మక్క ,నవీన్ హరినాగ, వర్మ, బాలాజి, శ్యామలచంద్రం, CITU మండలకన్వీనర్ రధాకుమారి, మంణుగూరు మండల సిపియం నాయకులు కొడిశాల రాములు సత్రంపల్లి సాంబశివరావు నివాళ్ళు అర్పించి సంతాపం తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం

**–రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**





**పాల్వంచ, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి ):**

గతంలోని (బి ఆర్ ఎస్ )ప్రభుత్వం హయాంలో 10 సంవత్సరాలుగా పరిష్కారం గాని అనేక ఉపాధ్యాయుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సర కాలంలోనే అనేక సమస్యలకు పరిష్కారం లభించిందని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు, కొత్తగూడెం పట్టణం లోని కొత్తగూడెం క్లబ్ లో తెలంగాణా రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 5వ మహాసభను నిర్వహించారు, ఈ మహాసభల్లో గౌరవ అతిధిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు, కొత్త టీచర్ల నియామకం వెంటి చర్యలు చేపట్టిందన్నారు, అపరిష్కృతంగా వున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని కొత్వాల అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, పారుపల్లి నాగేశ్వరరావు, పద్మలత, బి.రాజు, బి.కిషోర్ సింగ్, నంది కృష్ణ, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, డిష్ నాగేశ్వరరావు, కాపా శ్రీను, తంగెళ్ళ లక్ష్మణ్, పాల్గొన్నారు.

# కేజీబీవీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి



**చంద్రుగొండ ,డిసెంబర్ 9( ప్రజా జ్యోతి):** కస్తూరిబా గాంధీ లో పనిచేస్తున్న వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కేజీబీవీ వర్కర్స్ నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ నాయకులు ఎస్కే ఉమర్ మాట్లాడుతూ కస్తూరిబాలో పనిచేసే ప్రతి ఒక్కరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అతి తక్కువ వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్నారని ప్రభుత్వాలు మారిన వారి బతుకులు మారడం లేదని ఇప్పటికైనా వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వర్కర్స్ కు కనీస వేతనం 26 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీర్మాన రూపంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేసి సీఎంకు మెయిల్ ,ఉద్యమాలు, చలో హైదరాబాద్ లాంటి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు వరుకూటి వెంకటరావు అరుణ పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షునిగా బెండబోయిన మురళీ మోహన్

**చర్ల, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి )**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కొత్తగూడెంలో సోమవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టీఎస్ యుటిఎఫ్ ) 5వ మహాసభలో చర్ల మండలం ఎంపిపిఎస్ రామానుజపురం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బి. మురళీ మోహన్ ను జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సమావేశలో గౌరవ ఎమ్మెల్సీ అలుగుబెల్లి. నర్సిరెడ్డి , టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. చావా రవి, రాష్ట్ర కార్యదర్శి బి.రాజు కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బి. మురళీ మోహన్ మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలు వ్యతిరేకించాలని , ఉద్యోగులు ఓ పి ఎస్ వచ్చే వరకు పోరాటం చేయాలని, ప్రభుత్వ విద్య రంగాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు.

# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:**

ఏఐసిసి అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, పులి సైదులులు జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియా గాంధీ ఆలోచన వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం జరిగిందన్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు పనులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకుడు పడిదల నవీన్, కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీతాలు రాక పంచాయతీ కార్మికుల వెతలు

**మండల వ్యాప్తంగా ఇబ్బందులు పడుతున్న కార్మికులు**




**జూలూరుపాడు డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి )**

జూలూరుపాడు మండల వ్యాప్తంగా పంచాయతీ కార్మికులకు జీతాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు జీతాలు వస్తే కానీ కుటుంబం నడవని పరిస్థితుల్లో ఉన్నామని ప్రభుత్వం పంచాయతీ కార్మికుల అవస్థలను గుర్తించి జీతాలు చెల్లించాలని కోరుతున్నారు. ఓ పక్క పంచాయతీ పాలకవర్గం లేక జీతాలు రావడంలేదని మాటలు వినిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు కూడా ఎప్పుడు జరుగుతాయో అర్థం కాని పరిస్థితి ఉంది అయితే పంచాయతీ కార్మికులు మాత్రం నెలలు తరబడి జీతాలు రాక పోవడంతో ఇల్లు గడవలేని పరిస్థితిలో ఉన్నామంటున్నారు.

## పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్




*జూలూరుపాడు,డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి )*

జూలూరుపాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీ.బీ.ఎస్.ఎఫ్ తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయి బయలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. సుమారుగా 30 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ టాలెంట్స్లో పాల్గొన్నారు. ఈ టాలెంట్స్ లో ఇంగ్లీష్ మీడియం విభాగంలో జూలూరుపాడు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి నంద్రు నిశాంత్ ప్రథమ బహుమతి గెలుచుకోగా ద్వితీయ బహుమతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాపకల్లు విద్యార్థిని పి జోష్ణ సాధించడం జరిగింది. తెలుగు మీడియం భాగములో మొదటి బహుమతిని జూలూరుపాడు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎం రోహిత సాధించగా రెండో బహుమతి పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని డి గౌరీ సాధించడం జరిగింది. ప్రథమ మరియు ద్వితీయ బహుమతులు పొందిన విద్యార్థిని విద్యార్థులు ఈనెల 18వ తేదీన జిల్లా స్థాయిలో జరగబోయే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్లకు అర్హత సాధించడం జరిగింది. విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకను వీరికి గైడ్ టీచరుగా వ్యవహరించిన జివిఆర్ ప్రసాద్ కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## నేడే మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు

*జూలూరుపాడు, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి )*



సీఎం కప్ మండల స్థాయి ఆటల పోటీలు రేపటినుండి నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈనెల 6 7 తేదీల్లో గ్రామపంచాయతీ స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ కనపరిచిన వారిని మండలస్థాయి క్రీడలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈనెల 10 11 12 తేదీలలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. అథ్లెటిక్స్, కబడ్డీ వాలీబాల్, ఖో ఖో విభాగాలలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడల నిర్వహణకు అన్నిరకాల ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల నుండి వచ్చే క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి ఎంత దోహదపడతాయని యువత ఈ క్రీడల్లో పాల్గొని తమ నైపుణ్యాన్ని వెలికి తీసుకోవాలని ఆయన సూచించారు.

## అంజనాపురంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

*బూర్గంపహాడ్, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి ):*



కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు అంజనాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల మహిళ ప్రధాన కార్యదర్శి బి సుగుణ ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహింటిచారు. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందంటే త్యాగశీలి, అమృతమూర్తి సోనియా గాంధీ కారణమని, ఉద్యమ సమయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు రేవంత్ సర్కారు నడుంబిగించదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్

*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి )*



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని వివిధ శాఖల అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు, సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ఐ డి ఓ సి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు పాల్గొని అనేక సమస్యలను దరఖాస్తులు ద్వారా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లారు, ఈ సందర్భంగా చంద్రుగొండ మండలంలోని రావికంపాడు గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల లో అదనపు గదులు నిర్మాణం పూర్తయి నేటి వరకు బిల్లులు జమకాలేదని కాంట్రాక్టర్ భూపతి శ్రీనివాసరావు చేసిన దరఖాస్తును పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులను సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు, అదేవిధంగా సుజాతనగర్ మండలం వేప గడ్డ గ్రామానికి చెందిన కుమారి సర్వే నెంబర్ 446, 447 లో 22 కుంటల భూమి వారసత్వంగా తమకు వచ్చిందని అట్టి భూమికి పట్టా మంజూరు చేయాలని కోరగా సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు, పాల్వంచ మున్సిపాలి పరిధిలోని పాత కాలంలో నివాసం ఉంటున్న లీలావతి తన గేదెల షెడ్డు విషయంపై సమస్యను పరిష్కరించాలని కోరగా సంబంధిత మునిసిపల్ అధికారిని సమస్యను పరిష్కరించాలని కోరారు, పాత పాల్వంచ మండలం కొత్త సూరారం గ్రామానికి చెందిన భూక్య కళ్యాణ్ పాండురంగాపురం రెవిన్యూ గ్రామపంచాయతీ పరిధిలో మీసేవ కేంద్రాలు అందుబాటులో లేకపోవడం వలన రెవెన్యూ గ్రామపంచాయతీలు పాల్వంచ మండల కేంద్రానికి దూరంగా ఉండటం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్న కారణంగా మీ సేవ కేంద్రం ఈ ప్రాంతంలో మంజూరు చేయాలని కోరగా సత్వరమే ఈ సమస్యను ఈడీ ఎంకు ఎండార్స్ చేశారు, ఇల్లందు మండలం మామిడి గుండాల గ్రామానికి చెందిన ముక్తి కొమరయ్య తన కుమారుడి ఆరోగ్యం బాగోలేక అర్ధరాత్రి రోళ్లగడ్డ గ్రామం నుండి ఎల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు అందుబాటులో లేకపోవడం వలన విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించి బయటకు పంపించడం కారణంగా సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరగా జిల్లా వైద్య శాఖ అధికారికి అదనపు కలెక్టర్ ఎండాఫ్ చేశారు, ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

*జూలూరుపాడు, డిసెంబర్ 9(ప్రజా జ్యోతి )*




ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు సోమవారం జూలూరుపాడులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మాళోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం టపాసులు బాంబులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రదాతగా సోనియాగాంధీ చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సోనియాగాంధీ చేసిన కృషిని తెలంగాణ సమాజం మర్చిపోలేదన్నారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించి ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణను ఏర్పాటు చేస్తే, ఆంధ్రప్రదేశ్ లో పార్టీ దెబ్బతింటుందని తెలిసి కూడా సోనియాగాంధీ విద్యార్థి, అమరుల త్యాగం చూసి చలించిపోయారన్నారు. ఆనాటి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ చేసిన త్యాగాన్ని తెలంగాణ ప్రజలు గుర్తించి 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకున్న అశలు, ఆకాంక్షలు, నిధులు, నీళ్లు, నియామకాలు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. మళ్లీ రాబోయేది కాంగ్రెస్ పరిపాలనని, కాంగ్రెస్ పరిపాలనలో సబ్బండ వర్గాలు ఆనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు లచ్చు నాయక్, వెంకన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్‌రావు, జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, ఉద్యమకారులు వేల్పుల నరసింహారావు, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు గోపు రామకృష్ణ, మండల సేవాదళ్ అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌడం నరసింహారావు, రామిశెట్టి నాగేశ్వరరావు, కొలిపాక వెంకటేశ్వర్లు, కొమ్మినేని రాంబాబు, మైనార్టీ నాయకులు షేక్ మైబు, పోతురాజు నాగరాజు, మాదుగుల నాగరాజు, మద్దిశెట్టి వంశీ, కోట కుమార్ భూక్యా చందా, దారావత్ రోజా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా ప్రజల ఆరాధ్య దేవత సోనియా గాంధీ

### సోనియా జన్మదినం సందర్భంగా కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ వేడుకలు



*పాల్వంచ, డిసెంబర్ 09(ప్రజా జ్యోతి ):*



ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణా ప్రజల ఆరాధ్య దేవత అని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు అఖిల భారత కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు, యూపీఏ మాజీ చైర్మన్, ఎంపీ శ్రీమతి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, కొత్వాల నాయకత్వంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, పాల్వంచ అయ్యప్పనగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు, సోనియా ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు, స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు, ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్ర విభజనతో రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా అధికారం కోల్పోతామని తెలిసి కూడా ధైర్యంగా తెలంగాణా ప్రకటించిన వీరవనిత సోనియా అని కొనియాడారు, ఆమె అడుగుజాడల్లో నడుస్తున్న కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు యావత్ భారతములోని కాంగ్రెస్ శ్రేణులు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాయని కొత్వాల అన్నారు, సోనియా ఆశీస్సులతో తెలంగాణాలో పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నదన్నారు, త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించేలా కార్యకర్తలు కృషిచేసి, సోనియా గాంధీకి కానుకగా ఇవ్వాలని కొత్వాల అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, బరిపటి వాసుదేవరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఎస్వీర్క్ ఆచార్యులు, కాల్వ భాస్కరరావు, బాలినేని నాగేశ్వరరావు, దొప్పలపూడి సురేష్ బాబు, బి.బాలూ నాయక్, కాపర్తి వెంకటాచారి, వెంకటేశ్వర్లు, పైడిపల్లి మనోహర్, మాలోత్ కోటి నాయక్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, నల్లమల్ల సత్యం, వాసుమల్ల సుందర్ రావు, ఏలూరు రామారావు, చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, ధర్మసోత్ ఉపేందర్, SK బాషా, పులి సత్యనారాయణ, శనగా రామచందర్, పాకలపాటి రోశయ్య చౌదరి, మస్నా శ్రీను, కటుకూరి శేఖర్, అశోక్, బండి నాగరాజు, భూక్యా గిరి ప్రసాద్, భుశెట్టి సాంబయ్య, తెల్లం మహేష్, జర్పుల లింగ్య నాయక్, న్.సుమన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# హోమియోతో దీర్ఘకాల వ్యాధులకు చెక్

**సైడ్ ఎఫెక్ట్ లేని వైద్యానికి ఎనలేని ఆదరణ**

**రోగులకు విస్తృత సేవలు చేస్తున్న హోమియోపతి గోల్డ్ మెడలిస్ట్ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ కుమార్**



*చంద్రుగొండ, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):* ప్రజల్లో చైతన్యం వచ్చింది. తక్కువ సమయంలో వ్యాధిగ్రస్తులకు ఇంగ్లీష్ వైద్యంలో సేవలు అందిస్తున్న దీర్ఘకాలికంగా మందులు వాడితే సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని దానికి బదులుగా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని వ్యాధులకు అద్భుతమైన వైద్యం హోమియో ద్వారా పూర్తిగా నయం చేయవచ్చునని వివిధ మాధ్యమాల ద్వారా తెలుసుకున్న ప్రజలు తమ వ్యాధుల నిర్మూలనకు ఉచితంగా సేవలు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న చంద్రుగొండ ప్రభుత్వ వైద్యశాలలో హోమియోపతి వైద్యానికి క్యూ కడుతున్నారు. రోజుకు వంద మందికి పైగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చి విస్తృత సేవలు అందిస్తున్న గోల్డ్ మెడలిస్ట్ హోమియోపతి వైద్యులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ ద్వారా దీర్ఘకాలిక వ్యాధులకు వస్తుండటం చూస్తుంటే మంచి ఫలితాలు వస్తున్నాయని ఇట్టే తెలుస్తుంది. డాక్టర్ ప్రవీణ్ కుమార్ ను ప్రజా జ్యోతి కలుసుకొని పలు వివరాలు తెలుసుకోవడం జరిగింది. హోమియోపతి వైద్యంలో దీర్ఘకాలిక వ్యాధులైన మధుమేహం ,మైగ్రేన్ పాలిప్స్, కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, థైరాయిడ్, సోరియాసిస్, గర్భకోశ సంబంధిత వ్యాధులు లకు, హోమియోలో మంచి వైద్యం ఉందని ఆయన తెలిపారు. ఇక్కడికి వచ్చే రోగులకు తాము ఒకటే చెబుతామని ఓపికతో కొద్ది రోజులు హోమియో వైద్యాన్ని తీసుకుంటే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. రోగులకు ఎటువంటి సందేహాలు ఉన్న 76758 61207 ఈ నెంబర్కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ విషయంలో ఆయుష్ విభాగ రాష్ట్ర, జిల్లా వైద్యాధికారులు చక్కటి సహకారం అందించడం వల్లే ప్రజలకు సేవలు అందించ డానికి అవకాశం ఏర్పడిందన్నారు.

## పలు పాఠశాలలో జీవశాస్త్ర టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

*టేకులపల్లి, డిసెంబర్ 09, ప్రజాజ్యోతి :* తెలంగాణ జీవశాస్త్ర ఫోరమ్ రాష్ట్ర శాఖ ఆదేశానుసారం భద్రాద్రి కొత్తగూడెం డీఈవో ఉత్తర్వులను అనుసరించి సోమవారం మండల స్థాయిలో జరిగిన జీవశాస్త్ర టాలెంట్ టెస్ట్ లో మండలంలోని పలు పాఠశాలలో తెలుగు,ఇంగ్లీష్ మధ్యమాలలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలలో ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ , ద్వితీయ బహుమతులను జి హెచ్ ఎస్ టేకులపల్లి విద్యార్థులు ఎన్.గీత, ఎం.నీరజ్, తెలుగు మాధ్యమంలో ప్రథమ బహుమతి జెడ్.పి.హెచ్.ఎస్ కుంటాల్ల విద్యార్థి బి. సతీష్, ద్వితీయ బహుమతి జెడ్.పి.హెచ్.ఎస్. సులానగర్ విద్యార్థి ఏం.గణేష్ గెలుపొందారు. విజయం సాధించిన విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి జగన్ బహుమతులను అందజేసి, వారు మాట్లాడుతూ ఈ నెల 18న జిల్లా స్థాయిలో జరిగే పోటీలో కూడా విజయం సాధించి, మండలం పేరు నిలబెట్టాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీవీఎస్ఎఫ్ మండల ఇంచార్జి ఎం.గోపాలకృష్ణ, జిహెచ్ఎస్ ఇంచార్జి



ప్రధానోపాధ్యాయులు రంగారావు, ఉపాధ్యాయులు ఏ.శంకర్, బి.వీరన్న, నంద, తావుర్య, స్వరూపరాణి, దీప, యమున, జ్యోతి పద్మావతి ,వెంకట నారాయణ, సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు, తెలంగాణ తల్లి సోనియమ్మ జన్మదిన వేడుకలు




*పాల్వంచ, డిసెంబర్09(ప్రజా జ్యోతి):* పాల్వంచ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ కార్యాలయం లో తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు మరియు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా తెలంగాణ రైసింగ్ లోగో వున్న ప్లకార్డులు కార్యకర్తలు మరియు నాయకులు చేతపట్టుకొని విజయోత్సవ నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు, కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి, తెలంగాణ రైజింగ్ అంటూ నినాదాలు చేశారు, ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ తెలంగాణ సాధన శ్రీమతి సోనియా గాంధీ వల్లే సాధ్యపడిందని, ఆమె ఇచ్చిన తెలంగాణను అప్పుల పాలు చేసి యువతకు ఉద్యోగాలు లేకుండా చేసిన కెసిఆర్ ను కాంగ్రెస్ కార్యకర్తలు రేవంత్ రెడ్డి నాయకత్వం లో గద్దె దించి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నారని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేసి ఇందిరమ్మ పాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ,కాల్వ భాస్కర్,బద్ది కిషోర్,దొప్పలపూడి సురేష్ బాబు,బానోత్ రాము నాయక్,కొమర్రాజు విజయ్,పట్టణ ఓబీసీ అధ్యక్షులు బీఎన్ చారి,రూరల్ ఓబీసీ అధ్యక్షులు కట్టా సోమయ్య,(ఐఎన్టియుసి)నాయకులు బాలు నాయక్, శనగ రాంచందర్,సాంబయ్య,మైనారిటీ అధ్యక్షులు ఖాజా మియా,చాంద్,అబ్దుల్లా,ముజీబ్,జానీ మియా,యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చు మధు,ఓలపల్లి రాంబాబు,సదా శివ,ఆవుల మధు,రామకృష్ణ రెడ్డి,లక్ష్మి రెడ్డి,నల్లమల సత్యం,నునావత్ బాలు, మాలు నాయక్,ఏలూరి రామారావు,చిన్నంశెట్టి రంగారావు,కిలారు నాగ మల్లేశ్వర రావు,ఇజ్జగాని రవి గౌడ్,సమ్మెట అప్పారావు,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ శశి,జనరల్ సెక్రటరీ భాను తేజ,జనరల్ సెక్రటరీ షేక్ షఫీ,వైస్ ప్రెసిడెంట్ జక్కుల రాము,వైస్ ప్రెసిడెంట్ (ఉమెన్ ) స్వాతి రెడ్డి,రూరల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బండి నాగరాజు, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ భార్గవ్,వైస్ ప్రెసిడెంట్ కళ్యాణ్, వైస్ ప్రెసిడెంట్ (ఓబీసీ) గండు భరత్,పాల్వంచ రూరల్ కాంగ్రెస్ నాయకులు భూక్య గిరి ప్రసాద్,గంధం నరసింహ రావు,నూకల సతీష్,రాము,వేమా రాంబాబు,రఫీ,చారి తదితరులు పాల్గొన్నారు.

## లంబాడ హక్కుల పోరాట సంఘం మండల అధ్యక్షునిగా తేజావత్ ప్రేమ కుమార్

*బూర్గంపహాడ్, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):* బూర్గంపహాడ్ లంబాడా హక్కుల పోరాట సంఘం మండల అధ్యక్షునిగా తేజావత్ ప్రేమ్ కుమార్ సోమవారం ఎన్నికయ్యారు. ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమా నాయక్ ఏకగ్రీవంగా తేజావత్ నాయకన్ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షుని పదవిని అప్పగించినందుకు రాష్ట్ర కార్యదర్శి భీమానాయక్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. లంబాడా హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడా హక్కుల పోరాట సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల స్వర్ణోత్సవం

*పాల్వంచ, డిసెంబర్09(ప్రజా జ్యోతి ):* భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని, ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ది.22-12-2024 జరిగే స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జిల్లా ఇడొక్ లో జాయింట్ కలెక్టర్ శ్రీ వేణుగోపాల్ రావు గారు (జెసి రెవిన్యూ) గారి చేతుల మీదుగా జిల్లా ఇంటర్ విద్యాధికారి గారు శ్రీ హెచ్.వెంకటేశ్వరరావు గారు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి.శంకర్ గారు మరియు కళాశాల పూర్వ విద్యార్థి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కె.సంజీవరావు గారు వీరందరి ఆధ్వర్యంలో స్వర్ణోత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరింప చేయడం జరిగినది, ఇందులో భాగంగా కళాశాల పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని డిసెంబర్ 22న జరగబోయే స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోర్ కమిటీ సభ్యులు దొడ్డ రవి గారు మరియు కడలి శ్రీరామమూర్తి గారు కనగాల అనంత రాములు గారు మరియు ప్రచురణదాత గజ్జి, శ్రీనయ్య గారు మరియు కళాశాల సిబ్బంది నాగేశ్వరరావు గారు, గోపాలకృష్ణ గారు, పోచాల రావు గారు, రామారావు గారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## టీబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రతిభా పోటీలు



*బూర్గంపహాడ్, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి ):* తెలంగాణ బయాలాజికల్ సైన్స్ ఫోరం(టీబిఎస్ఎఫ్) ఆధ్వర్యంలో బూర్గంపాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు మండల స్థాయిలో ప్రతిభా పోటీలు సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రవీంద్ర ప్రశ్నపత్రాలను ఆవిష్కరించి విద్యార్థినీ విద్యార్థులకు అందజేశారు. సారపాక పాఠశాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులు బి లక్ష్మణ్ మండల ఇన్చార్జిగా ప్రతిభా పోటీలను నిర్వహించగా మండలములోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్దులు పాల్గొనగా జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్ గా వ్యవహరించారు. ఈ టాలెంట్ టెస్టు నందు తెలుగు మీడియంలో ప్రథమ,ద్వితీయ స్థానాలలో ఎస్ వాణిశ్రీ, షీలా రోషిని (బూర్గంపాడు),ఇంగ్లీషు మీడియంలో ప్రథమ స్థానం కే.వల్లిశ్రీ, అలివేలు (సారపాక),ద్వితీయ స్థానంలో ఆఫ్రా ఫాతిమా(బూర్గంపాడు) లు నిలిచారు.విద్యార్థులకు సారపాక జీవశాస్త్ర ఉపాధ్యాయులు డొనేట్ చేసిన ప్రథమ, ద్వితీయ బహుమతులను ప్రధానోపాధ్యాయులు రవీంద్ర విజేతలకు అందజేశారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం లో గెలుపొందిన విద్యార్దులు ఈనెల 18న జరుగబోయే జిల్లా స్థాయి పోటీలకు కొత్తగూడెం నందు హాజరవుతారని తెలిపారు. విద్యార్దులకు బహుమతులు అందించిన లక్ష్మణ్, మండల హెచ్ఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు జీవి రాంప్రసాద్, లక్ష్మణ్, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రకాష్,వైస్ సరోజినీ,శ్రీనివాసరావు, స్వరూప, , పద్మ, విజయభాస్కర్ లు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినోత్సవం

*పాల్వంచ, డిసెంబర్09(ప్రజా జ్యోతి ):* అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె మాధవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, అవినీతి కారణంగా పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింతగా దిగజారుతాయని దారిద్ర్యం, వివిధ రంగాల్లో అస్థిరత పెరిగిపోతాయనీ అంతిమంగా అది మౌలిక వసతుల వైఫల్యానికి, రాజ్య వైఫల్యానికి దారి తీస్తుందని తెలిపారు, ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన మరియు వకృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ శ్రీదేవి కోటగిరి రాంబాబు హారిక నరేష్ శివ నాగేంద్రబాబు ధర్మారావు వేణు బాల మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది



# సింగరేణి సౌర విద్యుత్ ప్లాంట్లకు ఒకే సారి 5 కేటగిరిలలో అవార్డులు

**కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి):**

సింగరేణిసంస్థలోసౌరవిద్యుత్ప్లాంట్ల నిర్వహణ, నిర్మాణం మరియు "నెట్ జీరో పాజిటీవ్ కంపెనీ" గా తీసుకునే చర్యలపై సింగరేణి సంస్థ ఒకే సారి 5 కేటగిలలో అవార్డులను అందుకుంది. సోమవారం సూర్యకాస్ హైదరాబాద్ వేదికగా ఈ నెల 5 వ తేదీన జరిగిన "తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ వార్షిక సౌర అవార్డుల సమావేశం లో " సింగరేణిసంస్థడైరక్టర్ (ఈ&ఎం) & ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు, జిఎం(సోలార్) జి.ఎస్.జానకి రామ్ లు ఈ అవార్డులను అందుకున్నారు. వాటిలో 1. ఫాస్టెస్ట్ డికార్బనైజింగ్ సి&ఐ కోల్ కంపెనీ ఆఫ్ ది ఇయర్ (పిఎస్ యు) బెస్టివ్ సౌర విద్యుత్



ప్లాంట్ల వేగవంతమైన అభివృద్ధికి. 2. బిజినెస్ & లీడర్షిప్ ఎక్సలెన్స్ అవార్డు. 3. సౌర ఇంజినీరింగ్ టీమ్ ఆఫ్ ది ఇయర్: బెస్ట్ కార్పొరేట్ నెట్ జీరో స్ట్రాటజీ. 4. ప్రాజెక్ట్ ఇన్నోవేషన్ ఆఫ్ ది ఇయర్– 5ఎం డబ్లు ఫ్లోటింగ్ సౌర ప్లాంట్ (ఇంజినీరింగ్, డిజైన్ & కన్స్ట్రక్షన్ విభాగం లో).5. బెస్ట్ పెర్ఫార్మింగ్ ప్రాజెక్ట్ఆఫ్ది ఇయర్–ఎస్ఎస్సి ఎస్సిఎల్ ఎల్ ఓఎండబ్ల్యుభూపాలపల్లి సౌర ప్లాంట్ .ఈ అవార్డుల కార్యక్రమం లో సంస్థ డైరక్టర్ (ఈ&ఎం) & ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సింగరేణి సంస్థ డైవర్సిఫికేషన్ చేసి విధానం నెట్ జీరో పాజిటీవ్ కంపెనీగా మారేందుకు తీసుకుంటున్న చర్యలపై సౌర విద్యుత్, పరిశ్రమలోని సవాళ్లను అదిగమించి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసే విధానం గురించి వివరించారు. అదే విధముగా ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బిఇఎస్ ఎస్ &పిఎస్ యపి) ప్రాముఖ్యతను వివరించి, వాటిని స్థాపించేందుకు చేస్తున్న ప్రణాళికలను గురించి వివరించారు. ఒకే సారి 5 అవార్డులను పొందిన మొట్ట మొదటి ప్రభుత్వ సంస్థగా సింగరేణి సంస్థ ఈ ఘనత సాధించినది అని పేర్కొన్నారు.

# ఎండబ్ల్యు సోలార్ ప్లాంట్ లను పరిశీలించిన అన్యువల్ సేఫ్టీ టీం మెంబర్స్

**కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి):**

సింగరేణి సంస్థ యందు 55 వ అన్యువల్ సేఫ్టీ ఫోర్ట్ నైట్ –2023, కొత్తగూడెం ఏరియా పెనుబల్లి లో ఉన్న 37 ఎండబ్ల్యు సోలార్ ప్లాంట్, రామవరం పరిధిలో ఉన్న 10.5 ఎండబ్ల్యు సోలార్ ప్లాంట్ లను అన్యువల్ సేఫ్టీ టీం మెంబర్స్ సోమవారం వాటికి సంబంధించిన పవర్ జనరేషన్ గురించి అడిగి తెలుసుకుని అనంతరం పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి పనికి ఎస్ఓపి ఎస్ఎంపి వాడటం గురించి అడిగి తెలుసుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం సోలార్ ప్లాంట్ టెక్నీషియన్లకు, సూపర్వైజర్స్ ఇన్చార్జిలకు వారు సూచనలు సలహాలు



ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సేఫ్టీ ఇన్స్పెక్షన్ టీం సభ్యులకన్వీనర్ఫిటజ్గెరాల్డ్జేసురత్నం జిఎం,(ఇ&ఎం)డబ్ల్యు ఎస్& ఇఎం, టీమ్ మెంబర్స్ పి.రాజీవ్ కుమార్, ఎజిఎం(ఇ&ఎం)ఎండబ్ల్యుఎస్, ఏ. నటరాజ ప్రసాద్,ఎస్ఇ (ఇ&ఎం) సోలార్ ఎనర్జీ, ఎం.రాకేష్,డివై.ఎస్ఇ (ఇ&ఎం) ఎస్ టిటిపి, కే. సత్యనారాయణ,డబ్ల్యుఎం ఐ(ఇఎల్ఇసి)ఆర్జి3/OC2, జి.సదానందం,డబ్ల్యుఎంఐ, ( ఇఎల్ఇసి)132/33కెవి, ఎస్/ఎస్(ఎంఎన్ జి), వీరితో పాటు కొత్తగూడెం ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణ రాజుఎజిఎం(ఇ&ఎం) 37మ &10.5 ఎండబ్ల్యు సోలార్ ప్లాంట్ ఇంచార్జ్ బోడా శంకర్, డివై.ఎస్ఇ, ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, వర్క్ షాప్ ఇంజనీర్ టీ.అనిల్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష,ఏఐటీయూసీఫిట్ కార్యదర్శిఎం. మధుకృష్ణ,సూపర్వైజర్స్ఇన్చార్జిభాను ప్రకాష్,ఆంజనేయులు,నిఖిల్,కిషోర్, టెక్నీషియన్స్, రమణ, శివరాం, సాయి కిరణ్, కనకరావు, సాయి కిరణ్, విలియం,శేఖర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల స్వర్ణోత్సవం





**పాల్వంచ, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లోని, ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ది.22-12-2024 జరిగే స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,జిల్లా ఇడొక్ లొ జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రావు (జెసి రెవిన్యూ) చేతుల మీదుగా జిల్లా ఇంటర్ విద్యాధికారి హెచ్. వెంకటేశ్వరరావు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. శంకర్ మరియు కళాశాల పూర్వ విద్యార్థి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కె.సంజీవరావు వీరందరి ఆధ్వర్యంలో స్వర్ణోత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరింపచేయడం జరిగినది,ఇందులో భాగంగా కళాశాల పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని డిసెంబర్ 22న జరగబోయే స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోర్ కమిటీ సభ్యులు దొడ్డ రవి,కడలి శ్రీరామమూర్తి కనగాల అనంత రాముల,ప్రచురణ దాత గజ్జి,శ్రీనయ్య,కళాశాల సిబ్బంది నాగేశ్వరరావు,గోపాలకృష్ణ గారు,పోచాల రావు,రామారావు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మైనార్టీ ఉద్యోగుల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముంతాజ్ అలీ ఎన్నిక



**పాల్వంచ, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయబడిన జిల్లా కార్యవర్గంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాల్వంచ పట్టణానికి చెందిన మొహమ్మద్ ముంతాజ్ అలీను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,వీరు ప్రస్తుతం టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు,ఈ ఎన్నికకు గాను ఎన్నికల అధికారిగా వ్యవహరించిన షేక్ రాజా సాహెబ్ (మైనార్టీ ఉద్యోగుల రాష్ట్ర కోఆర్డినేటర్) నియామక పత్రాన్ని అందజేశారు,ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మహమ్మద్ ముంతాజ్ అలీ మాట్లాడుతూ,నాకు ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ గారికి మరియు జిల్లా కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,జిల్లాలో ఉన్న మైనార్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, మైనారిటీ ఉద్యోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో జిల్లాలోని మైనార్టీ ఉద్యోగస్తులు మరియు రాష్ట్ర నాయకులు షేక్ సైదులు, 4వ తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు షేక్ సాదిక్ పాష,జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యండీ. యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యల పై ఎంపిడిఒ కి వినతి పత్రం



**పాల్వంచ, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి):**

పంచాయతీకార్యదర్శులసమస్యలపైపాల్వంచమండలంలోనికార్యదర్శులు ఎంపిడిఒగారికిరిప్రజెంటేషన్ఇవ్వడంజరిగింది,రిప్రజెంటేషన్లోభాగంగా పంచాయతీ కార్యదర్శుల జాబ్ చార్ట్ ప్రకారం నిర్వహించవలసిన ప్రాథమిక విధులుకాకుండాఇతరశాఖలపనులుమరియుసర్వేలుఅప్పగించేక్రమంలో వాట్సాప్ మెసేజ్లు జూమ్ మీటింగ్ ల ద్వారా కాకుండా సర్క్యులర్ ద్వారా మాత్రమే ఆదేశాలు జారీ చేయాలి అని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఆదివారాలు పండగలు మరియు సెలవు దినాల్లో మినహాయింపు ఇవ్వాలి అని, ఎటువంటి పనులు అప్పగించరాదు మరియు ఒత్తిడి చేయరాదు అని, తప్పనిసరి పరిస్థితుల్లో చేయవలసి వచ్చినప్పుడు వేతనంతో కూడిన కాంపెన్సేటరీ లీవ్స్ మంజూరు చేసి తర్వాత రోజుల్లో వాడుకునే వేసులబాటు ఇవ్వాలి అని తెలియపరచడం జరిగింది, అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు కోసం ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన గ్రామపంచాయతీకి సర్వే చేయుటకు కార్యదర్శికి తగినంత సమయం ఇవ్వాలి అని టార్గెట్లు పెట్టి మానసికంగా శారీరకంగా కార్యదర్శులకు ఇబ్బంది కలిగించరాదు అని కోరడం జరిగింది, ప్రజల యొక్క సొంత ఇంటి కల నెరవేర్చేటటువంటి గొప్ప పథకమైన ఇందిరమ్మ ఇల్లు లాంటి పథకాలకు అర్హులను గుర్తించినప్పుడు అనర్హులుగా గుర్తించబడే వారు కార్యదర్శులు పైన వ్యక్తిగతమైన శత్రుత్వాన్ని పెంచుకోటకు రోజువారి విధులు నిర్వహణలో ఆటంకాలు కలిగించే అవకాశం ఉన్నదని కావున ఇందిరమ్మ ఇళ్లకు అర్హులను గుర్తించు బాధ్యతను ఇందిరమ్మ గ్రామ స్థాయి కమిటీ వారికి అప్పగించాలి అని తెలియజేయడం జరిగింది, అదేవిధంగా ప్రమోషన్లు క్యాడర్ స్ట్రెంత్ ,జేపీఎస్ లకు రెండు సంవత్సరాల సర్వీస్ కలపడం ఓపీఎస్లను జేపీఎస్లుగా మార్చడం వంటి అంశాలను సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని కోరడం జరుగుతుంది.

# సుస్థిర వ్యవసాయంపై రైతులకు అవగాహనా సదస్సు



**బూర్గంపహాడ్ డిసెంబర్ 9, (ప్రజా జ్యోతి)**

బూర్గంపహాడ్ మండలం సారపాక తాల్లగొమ్మూరు ఐటీసీ ఎమ్ఎస్కె వారి ఆర్థిక సహాయంతో మైరాడా స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో ఆగ్రి బిజినెస్ సెంటర్ (ABC) రైతులకు సుస్థిర వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా, మైరాడ ప్రతినిధి షణ్ముఖ సాయి మాట్లాడుతూ, సీడ్ డ్రిల్లర్, డ్రమ్ సీడర్ ద్వారా రైతులు కరివేద పద్ధతిలో వరి పంట వేయడం వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, తక్కువ పెట్టుబడితో, కొద్దిపాటి నీటీ ద్వారా వ్యవసాయం ఎలా చేయాలో కూడా రైతులకు మెలుకువలు నేర్పించడం జరిగింది. రైతులు పంట మార్పిడి విధానం పాటించాలని, తద్వారా నేలలో హ్యూమస్ పోరా సమృద్ధి చెందుతుందని, రసాయనాల వినియోగం తగ్గించాలని రైతులకు సూచనలు ఇచ్చారు. రైతులు వ్యవసాయ పంటల వైపు మొగ్గు చూపి అధిక ఆదాయం పొందాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం విస్తరణ అధికారి దాసరి శృతి, మైరాడా అధికారి అగ్రోనామిస్ట్ శన్ముఖ్ సాయి, క్లస్టర్ కోఆర్డినేటర్ గణేశ్ , ఐత రాజు సీతారామరాజు, ధనుగూరి వెంకటేశ్వర్లు, పానుగంటి విజయ్ , కారం బాబూరావు, రైతులు పాల్గొన్నారు.

# నేడు సీఎం కప్ క్రీడా పోటీలు

**టేకులపల్లి, డిసెంబర్ 09, ప్రజాజ్యోతి:**

గ్రామస్థాయి నుంచి క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు ఈ నెల 10 నుంచి సీఎం కప్ 2024 క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గడదాసు రవీందర్రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10,11,12 తేదీలలో మండల స్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్ బాల్, వాలీబాల్, కబడ్డీ, కోకో క్రీడాంశాలు ఉంటాయని తెలిపారు. క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.